కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
ఆదివారం 09, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# మరిపించి.. మురిపించారు

## ప్రజల గుండెల్లో నిలిచారు..

- అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సార్‌దే..
- ప్రస్తుతమున్న తెలంగాణకు రాజన్న పాలన మళ్లీ కావాలి
- రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే మన లక్ష్యం
- రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ పొంగులేటి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు.. వితంతు.. అసరా పెన్షన్లు.. 104.. ఆరోగ్య శ్రీ.. ఫీజు రియంబర్స్ మెంట్.. రుణమాఫీ.. లాంటి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి కష్టాల్లో ఉన్న ప్రతి పేదవాడి గుండెల్లో వెలుగులు నింపిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సొంతమని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనని అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని మరిపించి... మురిపించేలా చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచా రని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని ఖమ్మంలోని ధంసలాపురం, రాపర్తినగర్ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ మిగతా 2లో..



ప్రజా సమస్యల పరిష్కార వేదికగా

# సోషల్ మీడియా..

- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా కేంద్రంగా ఎండగట్టాలి..
- సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోషల్ మీడియాని ఉపయోగించుకోవాలని, మతోన్మాద శక్తుల తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా కేంద్రంగా ఎండగట్టాలని సీపీఐ (ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవనం లో సోషల్ మీడియా పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్ నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో సోషల్ మీడియా పదునైన ఆయుధంగా తయారైందన్నారు. సమాచారాన్ని చేరవేయడంలో సోషల్ మీడియా అన్ని రంగాల్లోకన్న ముందంజలో ఉందన్నారు. సోషల్ మీడియాను మంచి పనులకు ఉపయోగించుకుంటే ఎంతో మంచి జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో ప్రజా సమస్యల మిగతా 2లో..

## సమస్యలకు మూలాలను తెలుసుకొని

# పోరాటం చేయాలి

- ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నిర్మాణ వర్క్ షాప్‌లో వక్తలు
- దేశ రాజకీయ పరిస్థితులు సిఐటియు అవగాహన
- రవాణా రంగంలో మార్పులు నేటి పరిస్థితులు అనే అంశాలపై పాలడుగు భాస్కర్, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



దేశంలో, రాష్ట్రంలో పాలకులు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరించడం వలన భారాలు, వేధింపులు, కాంట్రాక్టు విధా నం, ప్రైవేటీకరణ, అధిక ధరలు, జీతాలు పెంచకపోవడం, అనే సమస్యలు ప్రజలు, కార్మికులపై పడుతున్నాయి వీటికి వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహన సవరణ చట్టం 2019 తీసుకురావడం దేశంలోని ఆర్టీసీ లన్నీ నిర్వీర్యం మిగతా 2లో..

## డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ

# దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం జూలై 8, కెరటం న్యూస్

తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు అమలు చేయకుండా, నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా తెలంగాణ రాష్ట్రంలో తిరగడానికి సిగ్గు లేదా అని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మోడీని మిగతా 2లో..



# మరిపించి.. మురిపించారు

(మొదటిపేజీ తరువాయి..)

కట్ చేసి విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమమైన ముఖ్యమంత్రులు అనగానే కేవలం ఇద్దరు పేర్లు మాత్రమే వినిపిస్తాయన్నారు. ఒకరు నందమూరి తారక రామారావు కాగా, మరొకరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. వైఎస్ చనిపోయి ఏళ్లు గడిచిన నేటికి ప్రజలు స్మరించుకుంటున్నారంటే ఆయన చేసిన మంచి పనుల ద్వారా మాత్రమేనని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న తెలంగాణకు రాజన్న పాలన మళ్లీ తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. రాబోవు కురుక్షేత్ర యుద్ధంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తేవడమే



లక్ష్యంగా మనమంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్లు మలీదు జగన్, మిక్కిలినేని నరేంద్ర, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రఫీదా బేగం, నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎం.డి. ముస్తఫా, మియాభాయ్, ఇమామ్, కొప్పెర ఉపేందర్, బాణాల లక్ష్మణ్, బోడా శ్రావణ్ కుమార్, మందడపు రామకృష్ణ రెడ్డి, చావా శివరామకృష్ణ, పల్లె బోయిన చంద్రయ్య యాదవ్, దుంపల రవికుమార్, చెల్లా రామకృష్ణా రెడ్డి, కె .వి. చారి, మందడపు నాగేశ్వరరావు, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, వేముల సీత, శ్రీ కళా రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, తాళ్లూరి రాము, ఎయిర్ టెల్ నరసింహారావు, ఉమ్మినేని కృష్ణ, కొడాలి గోవిందరావు, వట్టికూటి సైదులు గౌడ్, కరాటే వేణు, ఉపేందర్, యువనేత గోపి, ఆటో ప్రసాద్, ఎ.వి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ

# దిష్టిబొమ్మ దహనం

(మొదటిపేజీ తరువాయి..)

నిలదీశారు. స్థానిక సరిత క్లినిక్ సెంటర్లో డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోడీ తెలంగాణ పర్యటన నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా ఉపేందర్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ విభజన సందర్భంగా తెలంగాణకి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో మోడి ఎలా పర్యటిస్తారని ప్రశ్నించారు, ముఖ్యంగా ఖమ్మం జిల్లాకు సంబంధించి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పి మోసం చేశారని ఆయన ధ్వజమెత్తారు, అలాగే రాష్ట్రంలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెడికల్ కాలేజ్ ఐఐటి,ఐఐఎం, త్రిబుల్ ఐటీ ,గిరిజన మైనింగ్ యూనివర్సిటీలు ఎటుపోయాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా తెలంగాణల పర్యటనకు రావడానికి సిగ్గులేదా అని దోజమెత్తారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసే అధికారంలోకి వచ్చి ఇంతవరకు ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయకుండా ఇంకా మోసం చేయాలని చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ ఉన్న ఉద్యోగాలను కూడా పీకేస్తున్నారని ఈ విషయాన్ని యువత గమనించాలని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో మోడీ పర్యటించి అర్హత లేదని సిగ్గుంటే ఇవన్నీ అమలు చేసి తెలంగాణకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కూరపాటి శ్రీను, బొడ్డు మధు, రావులపాటి నాగరాజు, చిన్న, యాట రాజేష్, వీరేందర్, నేరుసుల వెంకటేష్, మురళి, వెంకటరమణ, శభాష్ రెడ్డి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు మూలాలను తెలుసుకొని

# పోరాటం చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

అవుతున్నాయన్నారు ప్రధానంగా నేషనల్ పర్మిట్ వ్యవస్థ,రిజిస్ట్రేషన్లు మార్పులు చేయటం వలన ప్రైవేటు బస్సులు లాభాలు వచ్చే రూట్ లో స్టేజి క్యారేజీ పర్మిట్ తో బస్సులు నడిపే అవకాశం కల్పించారు. 2014 తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువ ఉన్నప్పటికిని పెట్రోల్ డీజిల్ ధరలు 50% అదనంగా ధరలు పెంచారు ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పెట్రోల్ డీజిల్ పై 16శాతం ఎక్సైజ్ సుంకం పెంచింది ఈ విధానాల వల్ల ప్రజా రవాణా అయినటువంటి ఆర్టీసీ లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ముందుగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు జెండా ఆవిష్కరణ చేసి సభకు అధ్యక్షత వహించారు నిర్మాణ వర్క్ షాపు సంబంధించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు గారు రెండు రోజులు షెడ్యూలు దాని యొక్క ప్రాధాన్యత వివరించారు. రెండు క్లాసు పై వివిధ రీజియన్ నుంచి వచ్చిన నాయకులు చర్చల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ లింగమూర్తి రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవీందర్ రెడ్డి రాష్ట్ర కోశాధికారి గంగాధర్ రీజనల్ అధ్యక్ష కార్యదర్శి బి రాంబాబు పి సుధాకర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ సుధాకర్ ఎల్లయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికగా

# సోషల్ మీడియా..

(మొదటిపేజీ తరువాయి..)

పరిష్కారం కోసం విలువైన సమాచారాన్ని ప్రభుత్వానికి,అధికారులకు, ప్రజలకు చేరవేసి ప్రపంచంలో ఎన్నో సమస్యలు పరిష్కరించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, వై విక్రం, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, పాలేరు సోషల్ మీడియా బాధ్యులు బోడపట్ల కార్తిక్, సోషల్ మీడియా మండల నాయకులు పొన్నం వెంకట్ రమణ,ఉమేష్, వెంకటేశ్వర్లు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీఓ ఆధ్వర్యంలో యోగ శిక్షణ తరగతులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఈ నెల పదో తేదోన ఉదయం 6 గంటలనుండి 7 గంటలవరకు స్థానిక టీఎన్జీఓ ఫంక్షన్ హాల్ నందు ప్రముఖ యోగ గురూజీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యోగ శిక్షణ ఇచ్చుటకు జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్ కార్యదర్శి ఆర్‌వీఎస్ సాగర్‌ల నిర్ణయం ఆరోగ్యమే మహాభాగ్యం. ఉద్యోగుల సమస్యల పరిష్కారం ,సంరక్షణ,సంక్షేమమే ,టీఎన్జీవో కర్తవ్యం యోగాతో ఒత్తిడిని జయిద్దాం ఖమ్మం జిల్లా ఉద్యోగుల సంక్షేమము, అభివృద్ధి , మానసిక ఉల్లాసమే లక్ష్యంగా గత సంవత్సరంన్నర కాలంలో ఉద్యోగుల సంక్షేమం వారి సమస్యల సాధన దిశగా చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం. అంతే కాకుండా మహిళా దినోత్సవం ,వన భోజనాలు , బతుకమ్మ ,ఆటలపోటీలు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలను మన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించుకున్నాం. కాలం మారింది. అనేక రూపాల్లో ఒత్తిడి పెరిగింది. దురదృష్టకర సంఘటనలు మనకు తారసపడుతున్నాయి. ఈ నేపథ్యంలో మన ఉద్యోగుల ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని భావించాం. వారి ఆరోగ్యమే లక్ష్యంగా టీఎన్ జీ ఓ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో యోగ శిక్షణ తరగతులు నిర్వహించుటకు నిర్ణయించి ముందడుగు వేస్తున్నాం.. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కీర్తిశేషులు సుశీల్ బాబు అతి చిన్న వయస్సులో గుండెపోటుతో మరణించటం తీవ్రంగా కలచివేసింది. వారి అంత్యక్రియలలో పాల్గొన్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అఫ్జల్ హాసన్, సాగర్ మన జిల్లా ఉద్యోగుల ఆరోగ్యం కాపాడుకోవాలని నిర్ణయించాం. ఇంట్లో , కార్యాలయంలో పలు రకాల పని ఒత్తిడికి లోనవుతున్న ఉద్యోగులు పలు అనారోగ్యాల బారిన పడుతుండటం మనకు తెలిసిందే.వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తలచి , వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ యోగ శిక్షణ నిర్వహించుటకు నిర్ణయించనైనది.కావు న టీ ఎన్ జీ ఓ జిల్లా ,టౌన్ ,యూనిట్ ,ఫోరమ్ ,మహిళా విభాగం ,అధ్యక్ష కార్యదర్శులు ,అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గం ,వారి వారి కార్యా లయ ప్రాథమిక సభ్యులకు తగు సమాచారం ఇచ్చి ఇట్టి శిక్షణ తరగతులకు హాజరు అయ్యే విధంగా చర్య లు తీసుకో వాలని విజ్ఞప్తి క్లాస్ కి హాజరు అయ్యే వారు .మ్యాట్ ,లేదా దుప్పటి .వాటర్ బాటిల్ తీసుకొని 10-7-2023 సోమవారం నుంచి ప్రతి రోజు ఉదయం 6 గంటలలోపు టీ ఎన్ జీ ఓ ఫంక్షన్ హాల్ కు రాగలరు.

# కలిసి నడుద్దాం..!

- ట్యాంక్ బండ్‌పై పొంగులేటి ఈవెనింగ్ వాక్...!
- వాకింగ్‌లోనే కాదు.. రాజకీయంగానూ శీనన్నతో కలిసి నడిచేందుకు సిద్ధమన్న వాకర్స్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సాయం సంధ్యావేళ.. సమయం రాత్రి 7 గంటలు.. పొద్దంతా ఉమ్మడి ఖమ్మంజిల్లా పర్యటనలో బిజీబిజీగా గడిపిన పొంగులేటి శీనన్న ఈవెనింగ్ వాక్ తో కాసేపు సేదతీరుదామని నగరంలోని లకారం ట్యాంక్ బండ్ కు వెళ్లారు. ఇంకేముంది శీనన్నను చూసిన అక్కడి వారంతా ఒక్కసారిగా సంతోషం వ్యక్తం చేస్తూ... శీనన్నతో కలిసి నడిచేందుకు ఉత్సాహకత చూపారు. శీనన్నతో వాకింగ్ లోనే కాదు.... రాజకీయంగా ఆయన తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆయనతో కలిసి నడిచేందుకు సిద్ధమని ఈ సందర్భంగా వాకర్స్ కొందరు శీనన్నకు తమ మద్దతు తెలిపారు. సుమారు గంట సేపు లకారంలో సేద తీరిన పొంగులేటి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ట్యాంక్ బండ్ కు వచ్చిన పలువురితో ఏ ఊరి నుంచి వచ్చారు... ఎంత మంది పిల్లలు... ఏం చదువుతున్నారు.... ఎక్కడ ఉంటారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వయస్సులో పెద్దవారిని దగ్గరికి తీసుకుని వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ నేపథ్యంలో కొందరు శీనన్నకు కరచాలనం చేసి... ఫొటో తీసుకునేందుకు ఆసక్తి చూపారు.

# మరణం లేని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి!

■ చింతకాని మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి

చింతకాని, కెరటం న్యూస్

ఈరోజు చింతకాని మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జగన్నాధపురంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బందెల నాగార్జున రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అపర భగీరధుడు,రైతు బాంధవుడు, ఆరోగ్యశ్రీ ప్రదాత,పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయిన మహనీయుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది పేదలు ఉచిత గుండె వైద్యం అందేలా తోడ్పడిన మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. పేద పిల్లలు కూడా ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాల తోపాటు, దళిత గిరిజన విద్యార్థులకు సైతం ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలలో ప్రవేశం లభించేలా చర్యలు తీసుకున్నారన్నారు. లక్షలాదిమంది ఇంజనీర్లను, వైద్యులను ఈ సమాజానికి అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూరి హరీష్, ముల్లంగి కోటయ్య, ముల్లంగి మురళి,మండేపూడి విజయ్, వార్డు నెంబర్



కొత్తపల్లి నరసయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరువూరి వెంకటేశ్వర్లు,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టల కృష్ణ, గమిడి ప్రసాద్, యారమాల రామనాథం, కాశీమల లక్ష్మణ్, గంటెల కిరణ్, యారమాల ప్రసాద్,వజ్రాల వెంకటేశ్వర్లు, రామకోటి, దాసరి ఉపేందర్,అమర్ల పూడి సంపత్, కాసిమాల గోపి, మొగపోతుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**వైరాలో భారీ బైక్ ర్యాలీ..**

వైరా, కెరటం న్యూస్: వైఎస్సార్ జయంతి వేడుకలను పురస్కరించుకుని వైరా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. సుమారు వెయ్యి బైక్ లతో జై కాంగ్రెస్ జై పొంగులేటి నినాదాలతో ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వైరా లోని వైఎస్సార్ విగ్రహానికి పొంగులేటి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో పొంగులేటితో పాటు విజయబాయి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతగాని జైపాల్, ధార్న రాజశేఖర్, చింతనిప్పు సుధాకర్, మిట్టపల్లి నాగి, పణితి సైదులు, మచ్చా రామారావు, తిరుపతి శ్రీను, లక్ష్మీబాయి, జాలాది రామకృష్ణ, కొల్లి రమేష్, ఉస్సేన్, రహీం, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

**నేలకొండపల్లి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోరట్లగూడెం ఎంపిటిసి నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగూరి వాసవి, కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోసపాటి శేఖర్, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ, మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జిల్లపల్లి నాగేశ్వరరావు, నేలకొండపల్లి ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు మామిడి సుభద్ర, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలడుగు అప్పారావు, బచ్చలకూరి నాగేశ్వరరావు, దేశబోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న వెంకట్ పచ్చిపాల

■ రవికుమార్‌కు ఆర్థిక సహాయం చేసిన జ్యోతి చికెన్ సెంటర్ యజమాని

■ చీమలపాడు బాధితుడికి పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన జ్యోతి చికెన్ సెంటర్ యజమాని వెంకట్ పచ్చిపాల



కారేపల్లి, జూలై 08, కెరటం న్యూస్

తోటి స్నేహితుడు రవికుమార్ చీమలపాడు ఘటనలో కాలు కోల్పోవడంతో తనకు తోచిన సాయం అందించాలనే సంకల్పంతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మండల పరిధిలోని వెంకటియ్య తండ గ్రామానికి చెందిన ఆంగోత్ రవికుమార్ ను కారేపల్లి జ్యోతి చికెన్ షాప్ అండ్ ట్రేడర్స్ యజమాని వెంకట్ పచ్చిపాల పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల పరిధిలోని చీమలపాడు లో గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో ఒక కాలు కోల్పోయి మరొక కాలు కు ప్లాస్టిక్ సర్జరీ చేయించి చికిత్స పొందుతున్న ఆంగోత్ రవికుమార్ ను వెంకటియ్య తండా గ్రామంలో వారి ఇంటి వద్ద వెళ్లి జ్యోతి చికెన్ షాప్ యజమాని వెంకట్ పచ్చిపాల రవికుమార్ ను పరామర్శించి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకట్ పచ్చిపాల మాట్లాడుతూ.. మిత్రుడు రవికుమార్ కు ఈ సంఘటన జరగడం బాధాకరమని అన్నారు. వారు త్వరగా కోలుకోవాలని కోరుతూ కుటుంబ సభ్యులను మనోధైర్యాన్ని కల్పించారు. రవికుమార్ ను ఆర్థిక సహాయం అందించిన వెంకట్ పచ్చిపాల తో పాటు వెంకటియ్య తండా వార్డు మెంబర్ బాలునాయక్, యువకులు శ్రీనివాస్, మహేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సాధించే వరకు పోరు

■ సిపిఐఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, సిరికొండ ఉమామహేశ్వరి



**నేలకొండపల్లి:** ముఖ్య మంత్రి కేసీఆర్ ఇచ్చిన లక్ష రూపాయల రైతు మాఫీ తక్షణమే అమలు చేయాలని, రైతాంగ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాకు రైతాంగం వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) నాయకులు పగిడిగత్తుల నాగేశ్వరరావు, సిరికొండ ఉమామహేశ్వరి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కోరట్లగూడెం, ముజ్జుగూడెం గ్రామాలలో పార్టీ జోనల్ స్థాయి సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతాంగ సమస్యల పట్ల ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలకు ముందు ఇచ్చిన లక్ష రూపాయల రైతు రుణమాఫీ ఐదేళ్లు గడుస్తున్న నేటికీ అమలు చేయకపోవడంతో తెచ్చిన అప్పులకి వడ్డీలు రెట్టింపై రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. స్థానిక మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తర లించి 5 నెలలు గడిచిన నేటికీ యాజమాన్యం బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు బండి రామమూర్తి, దేగల వెంకటేశ్వరరావు, మీగడ లింగరాజు సిరికొండ నాగేశ్వరరావు, గాదే వెంకటేశ్వర్లు, గురజాల ఉపేందర్, మంకెనపల్లి క్రాంతి కిరణ్, దండా సూర్యనారాయణ, దండా సత్యనారాయణ, గోపి, పుల్లయ్య, బోయినపల్లి కొండలరావు, ఆంజనేయులు అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

■ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేఏసీ చైర్మన్ పాలడుగు భాస్కర్

**నేలకొండపల్లి:** గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించా లని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేఏసీ చైర్మన్ పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిపి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు సెంటర్లో చేపట్టిన రిలే నిరవధిక సమ్మె శనివారం మూడవ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని సిఐటియుతోపాటు పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సందర్శించి తమ సంపూర్ణ సంఘీభా వం తెలియజేశారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో, ప్రభుత్వ కార్యక్రమాలలో విశేషమైన సేవలు అందిస్తున్న జిపి కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్ల క్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. అనేక ఏళ్లుగా అరకొర వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్న వారి వేతనాలలో మార్పు లేకపోవడం దారుణమన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనాలు సరిపోక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఆలోచన చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు వారి పోరాటానికి సిఐటియు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జేఏసీ కన్వీనర్ టీ విష్ణువర్ధన్, జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రామ సహాయం మాధవిరెడ్డి, ఐఎఫ్టియు రాష్ట్ర జేఏసీ కార్యదర్శి పకిడికత్తుల రామదాసు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగూరి ఆనందరావు, పగిడికత్తుల వీరయ్య, తదితరులు ఉన్నారు. సమ్మెలో పాల్గొన్న వారిలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్కే రహమతుల్లా, మండల అధ్యక్షులు లక్కం రామారావు, ఉపాధ్యక్షులు మెలుగూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, ప్రచార కార్యదర్శి ఎస్కే మస్తాన్ సాహెబ్, కోశాధికారి వాసిపల్లి అనిత, సభ్యులు నాగరాజు, సుధాకర్, వీరబాబు, ఉస్మాన్, గురుస్వామి, వెంకటేశ్వర్లు, సైదులు, పుల్లయ్య, బుచ్చిరాములు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

■ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రామసహాయం మాధవిరెడ్డి

**నేలకొండపల్లి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేయనున్న మేనిఫెస్టో పై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రామసహాయం మాధవి రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మేనిఫెస్టోపై ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన ప్రతి ఇంటికి కాంగ్రెస్ పథకం వస్తుందన్నారు. రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ, సొంతింటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, రైతులకు సరైన మద్దతు ధర, 4000 రూపాయలు పింఛన్ అందిస్తుందన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మీసాల ముత్తయ్య, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దండా సత్యనారాయణ ఎస్సీ సెల్ నాయకులు కుక్కల హనుమంతరావు, కందుల గురునాథం, నేలకొండపల్లి ఎంపీటీసీ దోసపాటి కల్పన, దోసపాటి శేఖర్, వడ్డే జగన్ తదితరులు పాల్గొన్నారు.

